


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 54 | బుధవారం 3, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02


Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


### పనిచేయకపోతే నమస్కారం పెట్టి

# పక్కనపెట్టేస్తా

### ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు

అమరావతి, జూన్ 2 : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 4న ఎన్డీఏ నేతల సమావేశం జరగనుందని తెలిపారు. రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీల నియామకం జరగనున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో మిత్రపక్షాలను కలుపుకువెళ్లాలని.. బలం ఎక్కువా తక్కువా అనేది అనవసరమని, అటువంటి ఆలోచనలు కూడా పెట్టుకోవద్దన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలకు సీఎం స్పష్టం చేశారు. జెండా మోయాలంటే జెండా ద్వారా వచ్చిన అధికారంలో కార్యకర్తలను భాగస్వాములను చేయాల్సిందే అని చెప్పారు. పదవి ఎవరికీ శాశ్వతం కాదని.. పనిచేసినంత కాలం పదవికి ఢోకా ఉండదని సీఎం అన్నారు. పని చేయకపోతే నమస్కారం పెట్టి ఎటువంటి మొహమాటం లేకుండా పక్కనపెట్టేస్తానని తేల్చిచెప్పేశారు. ఎవరూ వన్ టైం ఎమ్మెల్యేగా మిగిలిపోవద్దన్నారు. అమెరికన్ డెమోక్రసీలో రెండు సార్లు మాత్రమే ఎన్నికయ్యేందుకు అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. 'మన దగ్గర ప్రజలు మెచ్చినంత కాలం మనం ఎమ్మెల్యేగా ఉండవచ్చు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగుంటే.. ఓట్లు పడతాయి.. ప్రజలు ఆదరిస్తారు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగోలేకపోతే ఓట్లు పోతాయి.. ఆ విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలి. పనిచేయకపోయినా పర్వాలేదు.. నోరు మాత్రం పారేసుకోవద్దు. తస్మాత్... జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యేలను చంద్రబాబు హెచ్చరించారు.





### నాకు ఆంధ్రాలోనే ముఖ్యమంత్రి అయ్యే

# దిక్కులేదు...

### ఇక తెలంగాణలో అవుతానా?

2లో

- హైదరాబాదులో పవన్ ప్రెస్ మీట్
- తాను రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడంలేదని స్పష్టీకరణ
- బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉద్ఘాటన

### నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్

# ఘాటు స్పందన



2లో

### గుజరాత్‌లో ఘోర రోడ్డు

## ప్రమాదం

### రెండు బస్సులు ఢీకొని ఏడుగురి మృతి



గుజరాత్, జూన్ 2 : గుజరాత్–మహారాష్ట్ర హైవేపై మంగళవారంఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రెండు

మిగతా 2లో...

### సునీల్ కుమార్ వ్యాఖ్యలపై

# విచారణ చేయాలి



పశ్చిమగోదావరి జిల్లా, జూన్ 2 : సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమవరంలో జరిగిన ఓ సమావేశంలో అనవసరంగా ఆయన మాట్లాడారని ధ్వజమెత్తారు. పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలపై పోలీసులు విచారణ చేపట్టాలని సూచించారు. 4000 ఎస్సీ, ఎస్టీ కేసులపై ఛార్జిషీటు వేయించానని ఆయన ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. సీబీ సీఐడీకీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు

మిగతా 2లో...

### "ధైర్యముంటే నన్ను

# అరెస్ట్ చేసుకోండి"..

### ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



జూన్ 2 : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో

2లో

### అనవసర బలవంతం

# తగదు

### వందేమాతరం పూర్తి గేయంపై శశిథరూర్



తిరువనంతపురం, జూన్ 2 : కేరళలో 'వందేమాతరం' గేయంపై వివాదం చెలరేగుతున్న

మిగతా 2వ పేజీలో..

### అమరావతిపై జగన్ వ్యాఖ్యలు పూర్తిగా

# బాధ్యతారాహిత్యమైనవి



నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం గేయంలోని ఐదు చరణాలతో పూర్తి గేయాన్ని పాడాలని ఆదేశించడం అనవసరమైన బలవంతమవుతుందని అభిప్రాయ పడ్డారు. వందేమాతరం గేయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తారని, అయితే ప్రతి కార్యక్రమం లోనూ పూర్తి గేయం పాడాలంటూ తప్పనిసరి చేయడాన్ని సమర్థించడం కష్టమని అన్నారు. 'వందేమాతరం జాతీయ గేయం. దీనిని ఆలపించేటప్పుడు గౌరవంతో లేచి నిలబడతాం. మొదటి రెండు శ్లోకాలు జాతీయగీతానికి సమానమైన గౌరవాన్ని ఇస్తాయి. చాలా మందికి నోటికి కూడా వచ్చి ఉంటుంది' అని శశిథరూర్ పేర్కొన్నారు. సాంప్రదాయబద్ధంగా వందేమాతరం గేయాన్ని కార్యక్రమం ప్రారంభంలో పాడతారని, జాతీయగీతాన్నిచివర్లో పాడతారని అన్నారు. అయితే ఇప్పుడు వందేమాతరం గేయంలోని ఐదు శ్లోకాలను ఈవెంట్ ప్రారంభంలో,

2లో

సేవీపత్రిక ప్రజాసీమ
PRGI Regd. No : APTEL/26/A0819
జాతీయ తెలుగు దినపత్రిక


# అమరావతిపై జగన్ వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైనవి

అమరావతి, జూన్ 2 : రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతి గురించి వైఎస్ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారాహిత్యమైనవన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. రాజధాని నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపివేసి ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి.. ఇప్పుడు మావిగన్ అంటూ మాయ మాటలు చెప్తున్నారంటూ జగన్‌పై మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది గత వైసీపీ పాలనలోనే అని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు నిలిపి వేసి.. తద్వారా వేలాది కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారంటూ జగన్ తీరును మంత్రి మండిపల్లి తూర్పారబట్టారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశారంటూ ఆ పార్టీ అగ్రనేతలపై మంత్రి నిప్పులు చెరిగారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రాజధాని అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ఇప్పుడు అమరావతిపై అసత్యాలు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ జగన్ వైఖరిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం, రాష్ట్రం కలిసి వేగంగా చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. వైసీపీ హయాంలో నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షలు, రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని.. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశమన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ అమరావతిని తిరిగి గాడిలో పెడుతున్నామని ఆయన వివరించారు. రాజధానిపై రాజకీయాలు కాకుండా రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. అమరావతి రాష్ట్ర గౌరవానికి ప్రతీక, దాని నిర్మాణాన్ని పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# నాకు ఆంధ్రాలోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కులేదు... ఇక తెలంగాణలో అవుతానా?

జూన్ 2 : "నాకు ఆంధ్రప్రదేశ్‌లోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కు లేదు, ఇక తెలంగాణలో ఎందుకు అవుతాను?" అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనపై వస్తున్న విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసమే తాను ప్రయత్నిస్తున్నానంటూ కొందరు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడుతూ, తనను, జనసేనను లక్ష్యంగా చేసుకుని కొందరు పనిగట్టుకుని ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం ఊపందుకోక ముందు నుంచే తనకు ఇక్కడి సంస్కృతి, పోరాట స్ఫూర్తి అంటే ఎంతో ఇష్టమని, దానిని తన సినిమాల్లోనూ చూపించానని గుర్తుచేశారు. కొందరు నాయకులు తనను భౌతికంగా అడ్డుకుంటామని, దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని, అలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని పవన్ హెచ్చరించారు. చావుకు సిద్ధపడే పార్టీ పెట్టానని అన్నారు. "ఈ దేశం నాది. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. నేను ఎక్కడైనా తిరిగే హక్కు నాకుంది. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడదు. నన్ను రెచ్చగొడుతున్నారు కాబట్టే చెబుతున్నా, ఇకపై తెలంగాణలో జనసేన కచ్చితంగా పోటీ చేస్తుంది. ప్రతి సమస్యపై పోరాడుతుంది" అని ఆయన సంచలన ప్రకటన చేశారు. ప్రాంతీయ విద్వేషాలు దేశ సమగ్రతకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని పవన్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఉపాధి లేకపోతే, పరిశ్రమలు రాకపోతే దానికి ఆంధ్రోళ్లే కారణం అన్నట్టు మాట్లాడటం సరికాదు. నాయకుల మధ్య ఉండే విభేదాలను ప్రజలకు అంటించవద్దు" అని హితవు పలికారు.

# "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి".. ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!

తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు.

కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. రెండు బస్సులు ఢీకొని ఏడుగురి మృతి

బస్సులు, ఒక ట్రాక్టర్ ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో ఏడుగురు ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవదహనమవగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బర్డోలి తాలూకాలోని ఊవా, మానేక్‌పూర్ గ్రామాల మధ్య ఉన్న ధూలే–సూరత్ జాతీయ రహదారిపై ఈ విషాదం చోటుచేసుకుంది. ధూలే నుంచి నవాపూర్ మీదుగా సూరత్‌కు వెళ్తున్న ఒక ఎస్టీ బస్సు, ఎదురుగా వస్తున్న మరో ఎస్టీ బస్సును బలంగా ఢీకొట్టింది.

ఈ భీకర ప్రమాద ధాటికి బస్సుల్లో ఒకటి జాతీయ రహదారిపైనే బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. బస్సు బోల్తా పడిన కొద్ది క్షణాల్లోనే పెద్ద శబ్దంతో పేలుడు సంభవించి, మంటలు క్షణాల వ్యవధిలో వాహనం అంతటా వేగంగా వ్యాపించాయి.

దీంతో బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులకు బయటకు వచ్చే అవకాశం కూడా లభించలేదు. ఫలితంగా ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, 108 అంబులెన్స్ వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సూరత్ రూరల్ ఎస్పీ రాజేశ్ గధియా మాట్లాడుతూ.. 'అగ్నిమాపక దళం బస్సులో చెలరేగిన మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులను రక్షించి వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం బార్డోలిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నాం' అని అన్నారు.

# అనవసర బలవంతం తగదు.. వందేమాతరం పూర్తి గేయంపై శశిథరూర్

మళ్లీ చివరల్లో పాడాలని అంటున్నారనీ, ఇది బలవంతంగా రుద్దడమే అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐదు శ్లోకాలు పాడటం ఐచ్ఛికమని కేరళ ప్రభుత్వం అంటోందని, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ మాత్రం ఇందుకు భిన్నమైన అభిప్రాయంతో ఉన్నట్టు కనిపిస్తోందని శశిథరూర్ అన్నారు. జాతీయ గీతం ఎంత సమయంలో పూర్తవుతుందో దాదాపు అంతే సమయంలో పూర్తయ్యే మొదటి రెండు శ్లోకాలతో వందేమాతరం గేయం పాడటాన్ని జనం అంగీకరించడం, గౌరవించడం జరుగుతోందని అన్నారు. ఐదు శ్లోకాలతో పూర్తి గేయం తప్పనిసరి చేయడంపై వివాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమని, దీనికి ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

శశిథరూర్ వ్యాఖ్యలపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందించారు. వందేమాతరం గేయం పూర్తి స్థాయిలో పాడటం ఐచ్ఛికం కాదని, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్ణయం తీసుకోరాదని అన్నారు. దీనికి సంబంధించి హోం మంత్రిత్వ శాఖ స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇచ్చిందని చెప్పారు.

# గీతంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

## -ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు, సిబ్బంది పిల్లలు






పఠాన్ చేరు, (ప్రజా సీమ): ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం, పిల్లల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లోని క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభమైంది. ఆరు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల అధ్యాపకులు, సిబ్బంది పిల్లల కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, క్రికెట్ క్రీడలలో శిక్షణ అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో జరుగుతున్న శిక్షణ ద్వారా పిల్లల్లో జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలు పెంపొందడంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతున్నాయి. శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడలు కీలకమని నిర్వాహకులు తెలిపారు. క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలోని ఈ కార్యక్రమం ద్వారా చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు గీతం కుటుంబాల మధ్య సామూహిక భావనను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంపూర్ణ శ్రేయస్సుకు గీతం హైదరాబాద్ కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ వేసవి క్రీడా శిబిరం మరోసారి చాటిచెబుతోందని తెలిపారు.

# వర్షాకాలంలో ఇసుక తవ్వకాలపై ప్రత్యేక దృష్టి

## -డిఎల్ఎస్సి సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, (ప్రజా సీమ): వర్షా కాలంలో ఇసుక తవ్వకాలు నిలిచిపోయే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు నిరంతర ఇసుక సరఫరా కల్పించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్ సి) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు.. వర్చువల్ విసి ద్వారా రాజంపేట సబ్ కలెక్టర్ భావన హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇసుక తవ్వకాలు, రీచ్‌ల నిర్వహణకు సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సస్టైనబుల్ శాండ్ మైనింగ్ మార్గదర్శకాల ప్రకారం జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు నదీగర్భాల్లో ఇసుక తవ్వకాలను నిలిపివేసి, ఇప్పటికే స్టాక్‌యార్డుల్లో ఉన్న ఇసుకను మాత్రమే రవాణా చేయాలని నిర్ణయించారు. నందలూరు మండలం పాటూరులో ప్రతిపాదిత ఇసుక రీచ్‌కు రెవెన్యూ క్లియరెన్స్ పెండింగ్‌లో ఉందని, తిరుపతి జిల్లాకు లక్ష మెట్రిక్ టన్నుల ఇసుక కేటాయింపు ప్రస్తుతం సాధ్యం కాదని కమిటీ స్పష్టం చేసింది. జిల్లాలో టెండర్ ప్రక్రియలో భాగంగా మూడు రీచ్‌లకు ఒప్పందాలు పూర్తయ్యాయని, మరికొన్ని రీచ్‌లకు పనితీరు భద్రతా డిపాజిట్లు ఇంకా చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఇసుక రవాణాలో అక్రమాలను అరికట్టేందుకు అదనంగా 500 హోలోగ్రామ్ ట్రాన్సిట్ ఫారం రోల్స్ తెప్పించాలని నిర్ణయించారు. అలాగే ఇసుక లభ్యత, ధరలు, నాణ్యతపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని కలెక్టర్ తెలిపారు. అన్ని అంశాలపై జిల్లా శాండ్ కమిటీ తుది నిర్ణయాలు తీసుకోనుందన్నారు.

# సునీల్ కుమార్ వ్యాఖ్యలపై విచారణ చేయాలి

ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సంచలనమైన కేసులు ఉంటే తప్ప.. 200 కేసులకు మించి తీసుకోవడానికి వీల్లేదని చెప్పారు. 4000 కేసుల్లో ఛార్జ్‌షీటు వేయించానని పీవీ సునీల్ కుమార్ బరితెగించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని రఘురామకృష్ణరాజు విమర్శించారు. తన కస్టోడియల్ టార్చర్ కేసులో ఆయన పాత్ర ఉందని క్లియర్‌గా అర్థమైందని చెప్పారు. ఛార్జ్‌షీట్లు వేయించడంలో ఆయనకి సంబంధం ఏమిటనే విషయంపై పోలీసులు విచారణ చేయాలని సూచించారు. భీమవరంలో జరిగిన సమావేశానికి జాన్‌మార్క్ అనే వ్యక్తి ఢిల్లీ నుంచి వచ్చి మాట్లాడారని చెప్పారు. ఆయన సమావేశంలో మాట్లాడుతూ.. వాళ్లను వేసేయాలని.. వీళ్లని వేసేయాలని పిచ్చిపిచ్చిగా మాట్లాడారని ధ్వజమెత్తారు. మంచి ప్రభుత్వం అని చెప్పి హింసను ప్రేరేపిస్తూ.. పిచ్చిపిచ్చిగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకుంటారా..? లేదా..? అనేది ఈ ప్రభుత్వ విచక్షణకే వదిలేస్తున్నానని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

# నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన

జూన్ 2 : భారత్, నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు వివాదం పూర్తిగా ద్వైపాక్షిక అంశమని, ఇందులో మూడో దేశం ప్రమేయానికి ఆస్కారమే లేదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను చర్చల ద్వారా, చారిత్రక ఆధారాల ప్రాతిపదికన పరిష్కరించుకోవాలని పేర్కొంది. నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఇటీవల పార్లమెంటులో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ స్పందించింది. సరిహద్దు సమస్య పరిష్కారానికి భారత్, చైనాలతో మాట్లాడడమే కాకుండా, యూకే ప్రభుత్వంతో కూడా మాట్లాడామని చెప్పారు. యూకే ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిసారించాలని కోరుకుంటున్నామని, ఎందుకంటే, భారత్ ను బ్రిటీషర్లు పరిపాలించిన చరిత్రతో ఈ సమస్యకు సంబంధం ఉందని వివరించారు. అంతేకాకుండా, భారత్ తమ భూభాగంలోకి చొరబడినట్లే, నేపాల్ కూడా కొన్ని ప్రాంతాల్లో భారత భూభాగాలను ఆక్రమించుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు నేపాల్ పార్లమెంటులో తీవ్ర దుమారం రేపాయి. ప్రభుత్వ వైఖరిని బలహీనపరిచారంటూ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. దీంతో నేపాల్ విదేశాంగ శాఖ వెంటనే రంగంలోకి దిగి వివరణ ఇచ్చింది. ప్రధాని వ్యాఖ్యలు సరిహద్దులోని 'దస్‌గజ' (నో–మ్యాన్స్ ల్యాండ్) ప్రాంతంలో ఇరు దేశాల పౌరుల భూ వినియోగానికి సంబంధించినవని, అధికారిక ప్రాదేశిక వాదనలకు కాదని పేర్కొంది. లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా విషయంలో తమ అధికారిక వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకుంటామని స్పష్టం చేసింది. 1816 నాటి సుగౌలీ ఒప్పందం ప్రకారం కాలాపానీ, లిపులేఖ్, లింపియాధురా తమవేనని నేపాల్ వాదిస్తుండగా, ఆ ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ పేర్కొంటోంది. తాజాగా నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై స్పందించిన భారత్, ఏ దేశం మధ్యవర్తిత్వాన్నయినా తిరస్కరిస్తూ, ఇది కేవలం రెండు దేశాల మధ్య పరిష్కారం కావాల్సిన అంశమని తేల్చిచెప్పింది.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# కడప జిల్లా ఖాకీ వ్యవస్థలోనే గంజాయి కలకలం

## -హోంగార్డు సహా ఇద్దరి అరెస్ట్ -2 కిలోల గంజాయి స్వాధీనం-వివరాలు వెల్లడించిన కడప అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ప్రకాష్ బాబు



కడప జూన్ 2 (ప్రజా సీమ):గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనే పోలీసు విభాగానికి చెందిన ఓ హోంగార్డు గంజాయి కేసులో పట్టుబడటం జిల్లాలో సంచలనంగా మారింది. చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ప్రకాష్‌బాబు వివరాలు వెల్లడించారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప ఇన్‌చార్జి డీఎస్పీ బి. బాలస్వామిరెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ చేపట్టారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. .అరెస్టయిన వారిలో ప్రకాష్‌నగర్‌కు చెందిన కటిగండ్ల రమేష్‌బాబు (46), సీకే దిన్నె మండలం ఇందిరానగర్‌కు చెందిన చిలకల చాన్‌బాష (37) ఉన్నారు. వీరిలో రమేష్‌బాబు కడప కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నచౌక్ సీఐ బి. రామకృష్ణారెడ్డి, ఎస్ఐ టి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రకాష్‌నగర్ ప్రాంతంలో నిఘా ఉంచి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఒడిశా నుంచి సరఫరా.. కడపలో విక్రయాలు పోలీసుల విచారణలో కటిగండ్ల రమేష్‌బాబు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఏనుగగూడ గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకే గంజాయి కొనుగోలు చేసి కడపకు తీసుకొచ్చినట్లు వెల్లడైంది. అనంతరం స్థానికంగా చిలకల చాన్‌బాష, అతని భార్య సుబ్బమ్మ అలియాస్ ప్యారి, కొర్రపాటి రమేష్ అలియాస్ రమేష్‌తో పాటు మరికొందరికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి విక్రయాలు, కొనుగోళు ,, అక్రమ రవాణాపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల వ్యాపారంలో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరణ వంటి చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కేసును ఛేదించి గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన చిన్నచౌక్ సీఐ బి. రామకృష్ణారెడ్డి, ఎస్ఐ టి. హరిప్రసాద్, ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, పోలీసు సిబ్బంది వేణు, శివకుమార్, ప్రదీప్‌కుమార్, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి, నాగరాజు, నార్కోటిక్ బృంద సభ్యులు బాషా, ఇస్మాయిల్ తదితరులను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్, కడప ఇన్‌చార్జి డీఎస్పీ బాలస్వామిరెడ్డి, కడప చిన్న చౌక్ సిఐ బి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

# టీచర్లకు అనువైన ప్రాంతంలో శిక్షణ తరగతులు నిర్వహించాలి

## - డీఈఓ సుబ్రహ్మణ్యంకి ఎస్.టి.యు నాయకుల వినతి



మదనపల్లె (ప్రజా సీమ) : ఈనెల నాలుగవ తేదీ నుండి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు జరిగే శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు అనుకూలమైన ప్రదేశాల్లో నిర్వహించాలని ఎస్టియు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి,పోకల మధుసూదన మంగళవారం డిఈఓ సుబ్రహ్మణ్యంకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకేచోట శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుట వలన అన్నమయ్య జిల్లాలోని కొన్ని మండలాలకు శిక్షణ కేంద్రం దూరంగా ఉంటున్నాయన్నారు.అందు లోను నాన్ రెసిడెన్షియల్ శిక్షణ జరుగుచున్నందున ఆరురోజులపాటు ప్రతిరోజు దూర ప్రాంతాలకు ప్రయాణించవలసి ఉన్నందున సుండుపల్లి మరియు వీరబల్లి మండలాలు రాజంపేట కేంద్రానికి వెళ్లవలసి ఉన్నందున ఆ ప్రాంతంలో బస్సు సౌకర్యం అనువుగా లేకపోవడం వలన ఈ రెండు మండలాలను రాయచోటి శిక్షణా కేంద్రానికి కలపవలసిందిగాను,గుర్రంకొండ మండల ఉపాధ్యాయులను పీలేరు దూరప్రాంతమైనందున మదనపల్లికి కలపవలసిందిగా,అలాగే పుల్లంపేట పెనగలూరు మండలాలను రాజంపేటలో జరిగే శిక్షణ కార్యక్రమానికి కలపవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి కే.సుబ్రహ్మణ్యం మరియు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి అనురాధలను వారు కోరారు.

# ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కీ పుష్పగుచ్ఛం అందజేత



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:కొత్తగా నియమితులైన ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య విజయ ప్రకాష్ కీ సిఐటియు జిల్లా నేతలు వెంకట సుబ్బయ్య, రామసుబ్బారెడ్డి పుష్పగుచ్ఛం అందజేశారు. మంగళవారం బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రిపుల్ ఐటీ అభివృద్ధితో పాటు, విద్యార్థుల సౌకర్యాలపై శ్రద్ధ చూపాలని కోరారు.

# స్థానిక సంస్థల్లో ఎన్నికలలో విజయం మనదే

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి












సిద్ధవటం( ప్రజా సీమ) :రాబోయే స్థానిక ఎలక్షన్లో కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తుందని గొడ్డలి పార్టీ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు మంగళగిరి టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన స్పెషల్ ఇంటిన్సివ్ రివిజన్ (ంఊతీ) పై వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్లో ప్రతి ఓటర్ తో ఎలా అనుసంధానం కావాలి పార్టీ విజయానికి ఎలాంటి ప్రణాళిక రచించాలి అనే సందేశంపై అధినాయకుడు చంద్రబాబు నాయుడు సూచించారని డీఎస్సీ పై గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మా కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ సమస్య తీర్చడానికి డీఎస్సీ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి సంతకం చేసి కార్యచరణ నిర్వహించడం జరిగిందని గొడ్డలి పార్టీ గ్లోబెల్స్ ప్రచారం మొదలుపెట్టిందని మీరు అధికారంలో ఉన్నప్పుడు టీచర్లను మద్యం దుకాణాల వద్ద మద్యం అమ్మకాలు చేపట్టిన చరిత్ర మీకుందని చదువు చెప్పిన గురువుల చేత మీరు మద్యం అమ్మకాలు చేయించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్లోబెల్స్ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళగిరిలో వర్క్ షాప్

## - మదనపల్లి నుండి హాజరైన పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలి

## - పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తామని వెల్లడి





మదనపల్లె (ప్రజా సీమ) : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి,పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంపై మంగళవారం రాష్ట్రస్థాయి కీలక వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ సమావేశానికి రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,జాతీయ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా పార్టీ నాయకులు పాల్గొని ఓటర్ల జాబితా పునఃపరిశీలన ప్రక్రియ,పార్టీ శ్రేణులు తీసుకోవాల్సిన చర్యలు,ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,జోనల్ ఇన్‌చార్జ్ దామచర్ల సత్యతోపాటు కలిసి రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీను) తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలిలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని,సుదీర్ఘ అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు సూచనలు పాటిస్తే రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగవచ్చునన్నారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు అప్రమత్తంగా పనిచేస్తూ,ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారన్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతం,ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తోపాటు మంత్రుల ప్రసంగాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయని,నిస్వార్థంగా సేవలు అందించినప్పుడే ప్రజలలో గుర్తింపు ఉంటుందని వారు స్పష్టం చేశారు.రాష్ట్రం నలుమూలల నుండి మంత్రులు,ఇతర నాయకులు తరలి రావడంతో మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొందన్నారు.అదేవిధంగా మంత్రులు,వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కలుసుకోవడంతో ఈ పర్యటన ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# స్వచ్ఛ భారత్ & పర్యావరణ సంరక్షణ యాత్ర రాజ్వీర్ సింగ్, సౌరభ్: పాదాలతో రాస్తున్న స్వచ్ఛ భారత కథ

## 50 వేల కి.మీ. పాదయాత్ర, 25 రాష్ట్రాలు, ప్రకృతి సేవకులు



పుల్లంపేట మేజర్ న్యూస్:మహారాష్ట్రలో ఇండోర్ రాయపూర్ దగ్గర నుండిప్రారంభం అయిన వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి, అనంతరం 25 వేల కిలోమీటర్లు వాహనాల లిఫ్టలతో ప్రయాణిస్తూ భారతదేశాన్ని అన్వేషిస్తున్న ఇద్దరు యువ పర్యావరణ సేవకులు రాజ్వీర్ సింగ్ మరియు సౌరభ్ తెలంగాణ, మధ్యప్రదేశ్ మీదుగా ప్రయాణిస్తున్న వీరు ఇప్పటికి 25 రాష్ట్రాల్లో 10 వేల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేశారని తెలిపారు.2021 అక్టోబర్ 7న ఛత్తీస్గఢ్ రాయ్పూర్ నుంచి "భారత్ కీ పెడల్ యాత్ర" ప్రారంభించిన వీరు, బీహార్, ఒడిశా వంటి రాష్ట్రాలు, నేవీ హౌజ్ మరియు నేషనల్ ఎన్విరాన్మెంట్ సంస్థల మద్దతుతో ఈ మహత్తర యాత్రను కొనసాగిస్తున్నారు.యాత్ర లక్ష్యాలుపర్యావరణ సంరక్షణ & మూకజీవుల పెంపకం పై అవగాహన స్వచ్ఛ భారత్ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో బలోపేతంగ్రామీణ జీవన విధానాలు, సంప్రదాయాలు, ప్రకృతితో సహజీవనం ప్రపంచానికి పరిచయంవీరి యాత్రలో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, నేపాల్, బీహార్, ఝార్ఖండ్, సిక్కిం, నాగాలాండ్, అస్సాం, త్రిపుర, మిజోరం, మణిపూర్ వంటి ఉత్తర-తూర్పు రాష్ట్రాలను ఇప్పటికే కవర్ చేశారు. ప్రస్తుతం దక్షిణ భారతదేశం (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ) వైపు అడుగులు వేస్తున్నారు."ప్రకృతిని కాపాడడం మన కర్తవ్యం" అని చెప్పుతూ, "పెడ్ లగావ్, జీవన్ బచావ్" అనే సందేశంతో వారి యాత్ర కొనసాగుతోంది.సవాళ్లు & స్ఫూర్తిమహారాష్ట్రలో ఒంటరిగా 50 వేల కి.మీ నడక, వివిధ వాతావరణాలు, భాషా సమస్యలు, రహదారి ఇబ్బందులు --- ఎన్నో సవాళ్లను అధిగమించి వీరు తమ లక్ష్యం వైపు స్థిరంగా అడుగులు వేస్తున్నారు.వారి యాత్ర కేవలం కిలోమీటర్ల లెక్క కాదు --- ఇది ఆలోచనల యాత్ర, ప్రకృతి పట్ల ప్రేమ యాత్ర.రాజ్వీర్ సింగ్ & సౌరభ్ లాంటి యువకులు నేటి భారత యువతకు నిజమైన ప్రేరణ. వారి ప్రయాణం ఇంకా సాగాలి. మరిన్ని గ్రామాలు, మరిన్ని కథలు, మరిన్ని సందేశాలు రావాలి.జై హింద్! జై ప్రకృతి!

# వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఈ-ట్రాన్స్ పోర్ట్ పర్మిట్లు తప్పనిసరి

**- జూలై 1 నుంచి అమలులోకి కొత్త విధానం**

**- రైతులు,వ్యాపారులు సహకరించాలి**

**- జిల్లా వ్యవసాయ వాణిజ్య,మార్కెటింగ్ అధికారి టి.త్యాగరాజు**



మదనపల్లె (ప్రజా సీమ) : వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-ట్రాన్స్పోర్ట్ పర్మిట్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ వాణిజ్య మరియు మార్కెటింగ్ అధికారి తెలిపారు.జూలై 1, 2026 నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డుల పరిధిలో కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించే సమయంలో సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ఆన్లైన్లో ఈ-ట్రాన్స్ పోర్ట్ పర్మిట్ జారీ చేయబడుతుందని పేర్కొన్నారు.ఈ విధానం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో పారదర్శకత పెరగడంతోపాటు మార్కెట్ ఫీజు ఎగవేతను నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే ఉత్పత్తుల కొనుగోలు,రవాణా ప్రక్రియపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉండటంతో రైతులు,వ్యాపారులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. వ్యాపారులు,వాలంటరీ ట్రేడర్లు,రవాణా దారులు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఈ ట్రాన్స్పోర్ట్ పర్మిట్ పొందిన తర్వాత మాత్రమే వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించి పర్మిట్ లేకుండా సరుకులను తరలించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ-ట్రాన్స్పోర్ట్ పర్మిట్కు సంబంధించిన పూర్తి వివరాల కోసం రైతులు,వ్యాపారులు తమ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి సూచించారు.

# నాదెళ్ల లక్ష్మీరాజ్యం అకాల మృతి మిట్స్ వర్సిటీకి తీరనిలోటు

**- ఆవేదన వ్యక్తం చేసిన అధ్యాపకులు,విద్యార్థులు ఆవేదన**

**- నేడు ఋషి వ్యాలీ క్రాస్ మిట్స్ ఫామ్ హౌస్ నందు అంత్యక్రియలు**



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ వ్యవస్థాపకులు మరియు ఛాన్సలర్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరిసతీమణి,ఆర్.ఆర్.ఆర్.ఎడ్యుకేషనల్ అకాడమీ ట్రెజరర్ నాదెళ్ల లక్ష్మీ రాజ్యం అకాల మరణం పట్ల విశ్వవిద్యాలయ అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి,ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసినట్లు మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాదెళ్ల లక్ష్మీ రాజ్యం విద్యా,సేవా కార్యక్రమాల పట్ల ఎల్లప్పుడూ ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ,మానవతా విలువలను ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.ఆమె మరణం యూనివర్సిటీ కుటుంబానికి తీరని లోటని అన్నారు.ప్రజల సందర్శనార్థం శ్రీమతి నాదెళ్ల లక్ష్మీరాజ్యం పార్థివదేహాన్ని బుధవారం ఉదయం 10 గంటల నుండి మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రాంగణంలోని నాదెళ్ల పెద్దప్ప నాయుడుబ్లాక్లోఉంచనున్నట్లు తెలిపారు.బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు మరియు అభిమానులు ఆమెకు తమ అంతిమ నివాళులర్పించాలని కోరారు.అలాగే,నాదెళ్ల లక్ష్మీరాజ్యం అకాల మరణం నేపథ్యంలో 3వ తేదీ అనగా బుధవారం యూనివర్సిటీకి సెలవు దినంగా ప్రకటించినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.

# ప్రజలకు వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట

**- వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు**

**- మదనపల్లెలో వెన్నుపోటుకు రెండేళ్లు పుస్తకం ఆవిష్కరణ**





మదనపల్లె (ప్రజా సీమ) : సూపర్ సిక్స్ హామీలలో ఇచ్చిన ఆడబిడ్డల నిధి,నిరుద్యోగ భృతి ఎప్పుడూ అమలు చేస్తారు.రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న ఆడబిడ్డల నిధి రూ.36 వేలు,నిరుద్యోగ భృతి రూ.72 ఎప్పుడూ చెల్లిస్తారు సిఎం చంద్రబాబునాయుడు అని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు.కూటమి రెండేళ్ళ పాలనపై పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చంద్రబాబునాయుడు వెన్నుపోటు పాలనకు రెండేళ్ళు,జూన్ 4 నుంచి 12 వరకు చేపట్టే నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అవెన్యూ రోడ్డులోని వైకాపా కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలతో కలిసి రాష్ట్ర పార్టీ ముద్రించిన చంద్రబాబునాయుడు వెన్నుపోటు పాలనకు రెండేళ్ళు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇవ్వాల్సిన రూ.72 వేలు,ఆడబిడ్డలకు ఇవ్వాల్సిన రూ.36 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.పథకాలు ఇవ్వడం అమలు చేయకుండా కాలం గడిపేయడం చంద్రబాబునాయుడుకు అలవాటే అని ఎద్దేవా చేశారు.ఆడబిడ్డల నిధి,నిరుద్యోగ భృతి అమలు చేసే ముందు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన పెండింగ్ నిధులు మంజూరు చేసి,క్షమాపణలు చెప్పాలన్నారు.చంద్రబాబునాయుడు మోసాల పాలనకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 4 నుంచి 12 వరకు వివిధ రకాలుగా చేపడుతున్న నిరసన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈ కార్యక్రమాలకు ప్రజలు, మేధావులు,రాజకీయ పార్టీలు హాజరై చంద్రబాబునాయుడు మోసాల్ని గ్రహించాలని కోరారు.4వ తేదీ మండల కేంద్రాల్లో నిరసనలు, 8,9 తేదీల్లో టౌన్ హాళ్లలో వివిధ రాజకీయ పార్టీలో మీటింగ్స్,12వ తేదీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహిస్తామని ప్రకటించారు.అదేరోజు ఇచ్చిన హామీల ప్రతులను మంటల్లో తగలబెడతామని తెలిపారు.ప్రతీ ఒక్కరూ క్యూఆర్ కోడ్ తో ఫోన్లలో వెన్నుపోటుకు రెండేళ్ల బుక్ లెట్,పోస్టర్లు డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఉందని,రాష్ట్ర ప్రజలు దీన్ని డౌన్ లోడ్ చేసుకుని,వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.2019-24 మధ్య జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం రికార్డు స్థాయి సంక్షేమ పాలనను అందించిందని ప్రజలు మళ్ళీ,మళ్ళీ గుర్తుచేసుకునే విధంగా ఉందన్నారు.డిబిటి ద్వారా ప్రతి నెల సంక్షేమ పథకాల మొత్తం ప్రజల ఖాతాల్లో జగన్మోహన్ రెడ్డి వేశారని,ప్రజల చేతులలో డబ్బు వుండి కొనుగోలు పెరిగి,వ్యాపార అభివృద్ధి జరిగిందని వెల్లడించారు.ఇప్పుడు అదంతా సున్నా అయిపోయిందన్నారు.జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు ద్వారా స్కూల్స్ అభివృద్ధి చేస్తే,కూటమి ప్రభుత్వం దాతల కోసం ఎదురు చూస్తూ ప్రభుత్వం పాఠశాలల మరమ్మత్తులు చేయలేదన్నారు.ఇంగ్లీషు మీడియం ఎత్తివేసిందన్నారు.రైతులకు ఇన్సూరెన్స్,పంట నష్టపరిహారం చెల్లించడం ద్వారా ఆదుకోవడం జరిగిందని వివరించారు.కూటమి ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చిన అన్నదాత సుఖీభవ సక్రమంగా అమలు కాలేదన్నారు.డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేన్నారు.నేడు కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు పలురకాల ఇబ్బందులు పెడుతుందన్నారు.తల్లికి వందనం రూ.15 వేలు అని ప్రగల్భాలు పలికి చివరికి ఎంత ఇస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. మెగా డిఎస్సీ దగా డిఎస్సీ అయిందని ఎద్దేవా చేశారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇచ్చింది లేదని,కానీ తీసేసిన పెన్షన్లు సుమారు 6 లక్షలకుపైగా ఉన్నాయన్నారు.ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు 50 ఏళ్లకే ఇస్తామని చెప్పిన పించను ఏమైందని ప్రశ్నించారు.ఎందుకు పెన్షన్ తీసేశారని ప్రశ్నిస్తే కారణాలు చెప్పలేక బుకాయిస్తున్నారని ఆరోపించారు.నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఫెయిల్ అయ్యారని,డిఎస్సీ అవినీతి మయం అయిందని,ఇంక పెద్ద పదవి ఇస్తే ఇంకేం చేస్తారోనని అనుమానాలు వ్యక్తం చేశారు.కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శీలం రమేష్,ఈశ్వర్ రెడ్డి,ఇర్ఫాన్ షేక్,కౌన్సిలర్లు శ్రీనివాసులు,సుధాకర్,చరణ్,కిశోర్ కుమార్ రెడ్డి,ఈశ్వర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎన్.ఇర్ఫాన్ ఖాన్,పాల్ చంద్రశేఖర్,శారదా రెడ్డి,నాయకులు నాగరాజ రెడ్డి,ఖాదర్,పవన్ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ప్రజాదరణను చూసి భయపడుతున్నారు

**-రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ**



సిద్ధవటం, (ప్రజా సీమ) జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్పై ఆంక్షలు విధించడం లేదా ఆయన కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించడం ఎవరి వల్లా కాదని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు జనసేన పార్టీ చేసిన ప్రయత్నాలకు అనుమతులు నిరాకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ కేవలం ఒక రాష్ట్ర నాయకుడు మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా యువత, ప్రజల్లో విశేష ఆదరణ పొందిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడి సభలకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఏ రాష్ట్రంలోనైనా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, దేశంలో తిరగడానికి పాస్పోర్ట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి కొందరు రాజకీయ నాయకులు భయపడుతున్నారని, అందుకే జనసేన పార్టీ కార్యకలాపాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో కూడా జనసేనకు ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని, ఆ వాస్తవాన్ని జీర్ణించుకోలేక కొందరు నాయకులు అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరని, ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వాలు రాజకీయ పక్షపాత ధోరణితో వ్యవహరించడం సరికాదని, ఇలాంటి చర్యలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతాయని అతికారి కృష్ణ హెచ్చరించారు.

# నేటి నుంచి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

**- హజ్ యాత్ర ముగించుకుని స్వదేశాలకు వచ్చిన హాజీలకు ఘన స్వాగతం: రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష**

గుంటూరు : విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయవంతంగా యాత్రను ముగించుకుని తిరిగి స్వదేశానికి చేరుకుంటున్నట్లు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష తెలిపారు.మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక విమానాల ద్వారా హజ్ యాత్రికులు విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటున్నారని ఆయన గుంటూరు కార్యాలయం నుంచివిడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజీ హసన్ భాష మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న హాజీలకు రాష్ట్ర హజ్ కమిటీ తరఫున హృదయపూర్వక స్వాగతం పలికినట్లు తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి మొదటి దశలో ఏప్రిల్ 18, 19 తేదీల్లో బయలుదేరిన 333 మంది హజ్ యాత్రికులు తిరిగి మూడు ప్రత్యేక విమానాల ద్వారా స్వదేశానికి చేరుకుంటున్నారని వెల్లడించారు. రోజుకు 111 మంది చొప్పున మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజుల వ్యవధిలో యాత్రికులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని తెలిపారు. జూన్ 2న మధ్యాహ్నం 1.10 గంటలకు, జూన్ 3న మధ్యాహ్నం 1.00 గంటలకు, జూన్ 4న రాత్రి 11.20 గంటలకు ప్రత్యేక విమానాలు విజయవాడకు చేరుకుంటాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేద్దాం

## - మైనార్టీ సెల్ అధ్యక్షుడు దాదా గాంధీతో ధృవకుమార్ రెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేద్దాం అని కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు దాదా గాంధీ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురంలో దాదా గాంధీ ని, పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ అభివృద్ధికి, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు చర్చించారు. ప్రధానంగా మైనారిటీ వర్గాలైన ముస్లిం, క్రిష్టియన్ లు కాంగ్రెస్ పార్టీపై మొగ్గ చూపుతున్నారని, తమ ప్రాంతాల్లోని ఆ వర్గాల నేతలను గుర్తించి వీరిని కాంగ్రెస్ వైపు మొగ్గ చూపేలా కృషి చేయాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ, అభివృద్ధిపై విస్తృతస్థాయి అవగాహన ప్రజల్లో కల్పించారని చర్చించారు. ఏపిసిసి చీఫ్ షర్మిలారెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సమిష్టిగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బోనాల ఖాదర్ వల్లి పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలి: ఏఐటీయూసీ



పుల్లంపేట ప్రజా సీమ న్యూస్: పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ దాసరి జయచంద్ర, నంద్యాల సరోజనమ్మ ముఖ్య అతిథులుగా హాజరై ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజారోగ్య వ్యవస్థకు ఆశా కార్యకర్తలు వెన్నెముకలుగా నిలుస్తున్నప్పటికీ, వారికి తగిన గుర్తింపు, వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. నెలకు రూ.10 వేల గౌరవ వేతనంతో 24 గంటలపాటు సేవలు పొందుతూ, ఇన్సెంటివ్‌లను సకాలంలో చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని, నెలకు రూ.36 వేల కనీస వేతనంతో పాటు డీఏ ఇవ్వాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, పెన్షన్, ప్రమాద బీమా, ప్రయాణ భత్యం, స్మార్ట్ ఫోన్, వైద్య పరికరాలు, యూనిఫాం తదితర సౌకర్యాలు అందించాలని కోరారు. గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్‌లను వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని, ప్రతి పీహెచ్‌సీలో మహిళల రక్షణ కోసం పోష్ (ఆూూ) కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో పోరాటాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆశా కార్యకర్తలు చంద్రకళ, లక్ష్మి, నరసమ్మ, వెంకటసుబ్బమ్మ, కళావతి తదితరులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా త్యాగరాజ స్వామి ఆలయ వార్షికోత్సవం

## - అంగరంగ వైభవంగా గ్రామోత్సవం

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:స్థానికంగా వెలిసిన శ్రీసద్గురు త్యాగరాజ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు నాయీ బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం అన్నారు. మంగళవారం ఆ సేవా సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ మూల మూర్తికి పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రహ్మణ సంఘానికి చెందిన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడు గండికోట వెంకటశివ మాట్లాడుతూ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాలమేళాల, బాణసంచాల నడుమ అంగరంగ వైభవంగా శ్రీత్యాగరాజ స్వామి చిత్రపటాన్ని గ్రామోత్సవం నిర్వహించామన్నారు. గ్రామోత్సవంలో ఏర్పాటు చేసిన వేషధారణలు



ప్రజలను ఆకట్టుకున్నాయి. పలువురు ప్రముఖులు శ్రీత్యాగరాజ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆ సంఘం సభ్యులు దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డా.సుబ్రమణ్యం, సిద్దయ్య, పీరయ్య, గంగాధర్, చిన్న గంగయ్య, రమేష్ బాబు, సుబ్రమణ్యం, ప్రదీప్, చెంద్రాయుడు, ఆది, చంద్రబాబు, రామాంజనేయులు, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ నా! లేక దగా డిఎస్సీ నా?

## - ఏపి డిఎస్సీ అక్రమాలపై విచారణ చేపట్టాలి

## - వైసిపి యూత్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడు రహంతుల్లా ఖాన్


వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ఏపి మెగా డిఎస్సీ నా ! లేక నిరుద్యోగ అభ్యర్థులను దగా చేసిన దగా డిఎస్సీ నా? అని వైఎస్ఆర్సీపి యూత్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడు పఠాన్ రహంతుల్లా ఖాన్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిఎస్సీ పరిక్ష నిర్వహణలో, ఫలితాల ప్రకటనల్లో తీవ్రమైన అక్రమాలు జరిగాయని, దీని వెనుక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో ఒక డార్క్ ఆపరేషన్ సాగిందని ఆరోపణలు చేశారు. పేపర్ లీక్, డేటా డిలీట్, మెరిట్ లిస్ట్ లు మాయం అవడం.. వీటన్నింటిపై సిఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీఇఆర్టీ ఉద్యోగికీ ఫస్ట్ ర్యాంక్ రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఫలితాలను అందుబాటులో ఉంచకుండా కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మొబైల్ ఫోన్ లో మెసేజ్ రావడం, ఎంపికైన అభ్యర్థుల మెరిట్ జాబితాలను కలెక్టర్ కార్యాలయాల్లో ఎందుకు ప్రదర్శించలేదని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ ని రద్దు చేసి కేవలం పబ్లిసిటీ కోసం కూటమి



ప్రభుత్వం కాలయాపన చేస్తూ కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంపై మండిపడ్డారు. తీరా పరిక్షలు నిర్వహించాక స్కామ్ లతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డిఎస్సి అవినీతి, లీకేజీ వ్యవహారానికీ నైతిక బాధ్యతతో తక్షణమే మంత్రి లోకేష్ బాబు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్రీ పాలేటి గంగమ్మ కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి

## - బిజెపి సీనియర్ నేత గుత్తా హరికృష్ణ నాయుడు ఆకాంక్ష



మదనపల్లె (ప్రజా సీమ) : మండలంలోని చిప్పిలి నందు వెలసిన శ్రీ పాలేటి గంగమ్మ జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత గుత్తా హరికృష్ణ నాయుడు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ముందుగా స్థానిక బిజెపి నాయకులు ఆయన ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరికృష్ణ నాయుడు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా శ్రీ పాలేటి గంగమ్మ ప్రసిద్ధి గడించారన్నారు. గర్భగుడి పునర్నిర్మాణం ఎంతో అద్భుతంగా జరిగిందన్నారు. అమ్మవారి జాతరను ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అని, అదే స్పూర్తితో ఈ ఏడాది ఎంతో ఘనంగా నిర్వహించారని ప్రశంసించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని తద్వారా ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీదం శివకుమార్ యాదవ్, ఎన్.విశ్వనాథ్ రెడ్డి, సద్దల నరసింహులు, కుప్పం నారాయణ రెడ్డి, రాజోలు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించిన: తాసిల్దార్ పుల్లారెడ్డి




పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండల సభ భవనంలో తహసీల్దార్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా 2002 సంవత్సరపు ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలను 2025 ఓటరు జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియపై బీఎల్ఓలకు సమగ్ర శిక్షణ అందించారు. ఓటరు జాబితా సవరణ, ధృవీకరణ, వివరాల నమోదు, ఇంటింటి సర్వే నిర్వహణ తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాల పరిశీలనలో ఖచ్చితత్వం పాటించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బీఎల్ఓలకు సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్ రెడ్డి, బీఎల్ఓలు, వీఆర్వోలు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విధ్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

## - ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:మధ్యాహ్న భోజన పథకంలో విధ్యార్థులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్ లు సూచించారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వంట ఏజెన్సీ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని, ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు చేయడంలో చైతన్యవంతులు కావాలన్నారు. అలాగే వంటగది పరిసరాలు, భోజనం పంపిణీ చేసే ప్రదేశాలు, నిర్వాహకుల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మెనూ



విధానంలో భాగంగా విడియో ప్రదర్శన ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం వివిధ వంటలపై కాంపిటీషన్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం ఇంఛార్జీ కవిత, ఉపాధ్యాయుడు దస్తగిరి బాబు, సీఆర్పీలు నాగరాణి, సూర్యకుమారి, ఐఇఆర్టీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి/బోయలపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

## - పిఏ రెహమాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

## - వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : బోయ/వాల్మీకులపై దాడి చేస్తే సహించేది లేదని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ తీవ్ర హెచ్చరిక చేసింది. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు మాట్లాడుతూ బోయ మల్లన్నపై దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో బోయ మల్లన్నపై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాలను చక్కదిద్దడానికి రాష్ట్ర కమిటీ నుండి విచ్చేసిన జోన్-5 రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డికి హాలహర్వి మండలం గూల్యం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బోయ మల్లన్న తన సమస్యలను వివరించడం జరిగింది. మా సమస్యలు మా పైఅధికారులకు చెబుతావా అంటూ అహంకారంతో, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠజ్యోతి పీఏ రెహమాన్, బోయ మల్లన్నను కులం పేరుతో దూషిస్తూ, అమానుషంగా కొట్టి, తీవ్రమైన దాడికి పాల్పడ్డాడని తెలిపారు. రెహమాన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని, ఒక సామాన్య కార్యకర్తపై, వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిపై కుల దూషణ చేస్తూ దాడి చేసిన రెహమాన్‌ను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బోయ/వాల్మీకి ఫెడరేషన్ స్పందించాలని, బోయ వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధితుడికి అండగా నిలవాలని కోరారు. నాయకులను నమ్ముకుని పార్టీ కోసం కష్టపడే సామాన్య కార్యకర్తలపై ఇలాంటి దాడులు జరుగుతుంటే సమాజంలో బోయ/వాల్మీకులకు ఆత్మగౌరవం లేదా రెహమాన్ పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడానికి పూనుకుంటామని ప్రకటించారు. ఆలూరు నియోజకవర్గంలోని టిడిపిలో ఉన్న వాల్మీకులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంపల గంగరాజు, మేకల విజయ్ మోహన్, విష్ణుచైతన్య, గౌరమ్మ, బొగ్గిటి కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి సహకారం

## -ఆంధ్రప్రదేశ్ ఖాది చిన్న పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి



చిట్వేలి(ప్రజా సీమ)పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఓ వరమని లబ్ధిదారులకు సహాయ నిధితో ఆ కుటుంబంలో ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విధంగా ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయం సమాజం నిర్మితమవుతుందని చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మీ ఇంటి పెద్ద కొడుకుగా నేను అండగా ఉంటాను అని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సహాయ నిధి అందిస్తూ సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు చేరువయ్యేందుకు కృషిచేసిన రాష్ట్ర ఖాది బోర్డు చైర్మన్ కేకే చౌదరి ఆయన సిఫారసుతో చిట్వేలి మండలంలోని పలు గ్రామాలలో ఐదు కుటుంబాల లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి అందించడం జరిగిందన్నారు. కష్టంలో ఉన్న కుటుంబాలకు మండలంలో బాసటగా నిలుస్తున్న కేకే చౌదరి, కి లబ్ధిదారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు బాలు రామాంజనేయులు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేష్ రాజు, చిట్వేలి టౌన్ టిడిపి పార్టీ అధ్యక్షులు పగడాల వెంకటేష్, యూనిట్ ఇంచార్జ్ బండారు శివ, బూత్ ఇంచార్జ్ మధ్యన కోటయ్య, కమిటీ అధ్యక్షులు తుంగ చిన్న సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలమైన కూటమి సర్కార్

## - వైకాపా యువనేత అభివర్షిత్ రెడ్డి విమర్శలు



మదనపల్లె (ప్రజా సీమ) : ఎన్నికల సమయంలో సూపర్-సిక్స్ పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో పూర్తిగా విఫలమైందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ అభివర్షిత్ రెడ్డి విమర్శించారు. మహిళలు,రైతులు,విద్యార్థులు,నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా నిరుద్యోగ యువత ఎంతో ఆశగా ఎదురుచూసిన డీఎస్సీని కూడా దగా డీఎస్సీగా మార్చి అభ్యర్థులను మోసం చేశారని ఆరోపించారు.డీఎస్సీ నియామక ప్రక్రియపై సమగ్ర,సమర్థవంతమైన విచారణ చేపట్టి,మెరిట్ జాబితాలో ఉన్న అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు, విద్యార్థులకు,నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి,ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అభివర్షిత్ రెడ్డి కోరారు.

# సంగీత సామ్రాజ్యానికీ మకుటం లేని చక్రవర్తి

## - త్యాగరాజ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:త్యాగరాజ స్వామి సంగీత సామ్రాజ్యానికీ మకుటం లేని చక్రవర్తి అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం త్యాగరాజ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో తులసిరెడ్డి పాల్గొన్నారు. శ్రీరామ భక్తాగ్రేసరుడని, తెలుగు భాషోద్ధారకుడని కీర్తించారు. అలాంటి త్యాగరాజ స్వామికీ నాయీ బ్రహ్మణులు, కళాకారులు త్యాగరాజ స్వామి ఆలయాన్ని నిర్మించి, ప్రథమ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభకు అనుమతి నిరాకరణపై అసంతృప్తి

## - భావప్రకటన స్వేచ్ఛను హరించే చర్య
## - జనసేన నేత దాసరి రవిశంకర్




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:తెలంగాణలో జనసేన పార్టీ నవనిర్మాణ సంకల్ప సభకు అనుమతి నిరాకరణ పట్ల జనసేన నేత దాసరి రవిశంకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందనే భయంతోనే సభకు అనుమతి నిరాకరించారని, ప్రజాస్వామ్యంలో భావప్రకటన స్వేచ్ఛను హరించే చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నకృష్ణారెడ్డి, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, కృష్ణయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యలపై ఏఐటీయూసీ సమావేశం





రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): తిరుపతి జిల్లా పుల్లంపేట, ఓబులవారి పల్లె మండలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నందు ఈరోజు 02-06-2026 మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ దాసరి జయచంద్ర, నంద్యాల సరోజనమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా కామ్రేడ్ దాసరి జయచంద్ర మాట్లాడుతూ, ఎన్ సరోజనమ్మ గ్రామీణ ప్రజారోగ్యానికి వెన్నెముకగా నిలుస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం వాలంటీర్లుగా చూస్తూ కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. నెలకు రూ. 10,000/- గౌరవ వేతనంతో 24 గంటలు పనిచేయిస్తూ, ఇన్సెంటివ్ కూడా 6 నెలలు పెండింగ్ పెడుతున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ - ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన డిమాండ్లు:కార్మికులుగా గుర్తింపు: వాలంటీర్ ముసుగు తొలగించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం రూ. 36,000/-:లి కేంద్ర కనీస వేతన చట్టం వర్తింపజేసి ఫిక్స్‌డ్ జీతం రూ. 36,000/-ం డి ఏ ఇవ్వాలి. ఇన్సెంటివ్ విధానం రద్దు చేయాలి. లిపర్మినెంట్ ఉద్యోగం:లి కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి 60 ఏళ్ల వరకు ఉద్యోగ భద్రత, పెన్షన్ కల్పించాలి. ఇ ఎస్ ఐ పీఎఫ్ , గ్రూప్ ఇన్సూరెన్స్:లి అన్ని సామాజిక భద్రతా పథకాలు వర్తింపజేయాలి. కోవిడ్‌లో చనిపోయిన ఆశాల కుటుంబాలకు రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలి. పని గంటలు �: సెలవులు: 8 గంటల పని విధానం, ఆదివారం, పండుగ సెలవులు ఇవ్వాలి. స్మార్ట్ ఫోన్, టి ఏ ఆన్‌లైన్ రిపోర్టింగ్ కోసం స్మార్ట్ ఫోన్, నెలకు రూ. 500 డేటా చార్జీలు, రూ. 3,000 ప్రయాణ భత్యం ప్రభుత్వమే ఇవ్వాలి. లియూనిఫాం ఓ వైద్య కిట్:లి ఏడాదికి 2 చీరలు, ఢూ మిషన్, థర్మామీటర్, గ్లూకోమీటర్, మెడికల్ కిట్ ఇవ్వాలి. లిపెండింగ్ ఇన్సెంటివ్:లి గత 2 ఏళ్ల పెండింగ్ ఇన్సెంటివ్ వడ్డీతో సహా వెంటనే చెల్లించాలి. ప్రమాద బీమా: విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే రూ. 10 లక్షల బీమా కల్పించాలి. పోష్ కమిటీ: లైంగిక వేధింపుల నిరోధానికి ప్రతి పి హెచ్ సి లో పోష్ యాక్ట్ కమిటీ వేయాలి. ఈ డిమాండ్ల సాధన కోసం జాతీయ స్థాయిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఫిక్స్‌డ్ జీతం రూ. చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు జీవో ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో పుల్లంపేట మండల ఆశా కార్యకర్తలు చంద్రకళ, లక్ష్మి, నరసమ్మ వెంకటసుబ్బమ్మ కళావతి ఆశా కార్యకర్తలు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# (ఎస్.ఐ.ఆర్)పై సీఎం చంద్రబాబు అధ్యక్షతన వర్క్ షాప్

## - హాజరైన తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్
## - మంత్రులు,ముఖ్య నేతలతో మాటామంతి






మదనపల్లె (ప్రజా సీమ) : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు జాబితాసమగ్ర పరిశీలనపై వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు,ఎమ్మెల్యేలతోపాటు తంబళ్లపల్లి నుండి మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ యాదవ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా పరిశీలన,ప్రతి ఓటుజాబితా నుండి తొలగిపోకుండా చూసుకోవడం, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావడం వంటి అంశాలపై పార్టీ శ్రేణులకు చంద్ర బాబు దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ ఈ కార్యక్రమా నికి హాజరు కావడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. వివిధ శాఖల మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాసేపు ఆయనతో ముచ్చటించారు. ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి. శంకర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై శిక్షణ శిబిరం ఎంతో అద్భుతంగా జరిగిందని,సీఎం చంద్రబాబు నాయుడు అనేక అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారన్నారు. అధినేత ఆదేశాల మేరకు తంబళ్లపల్లెలో పార్టీ కార్యక్రమాలను,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం కొత్త అనుభూతినిచ్చిందన్నారు. అన్నివేళలా తనకు అండగా నిలిచిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

# మదనపల్లె విద్యార్థి పవన్ కుమార్ నాయక్ కి విశిష్ట గౌరవం

## - డాక్టరేట్ ప్రకటించిన అన్నామలై యూనివర్సిటీ - నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రదానం - శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు,ప్రముఖులు





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,నక్కలదిన్నె తాండాకు చెందిన పరిశోధన విద్యార్థి బి.పవన్ కుమార్ నాయక్ మంగళవారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము,కేంద్ర గిరిజన వ్యవహార శాఖ మంత్రి జువర్ ఓరంతో ముఖాముఖిగా భేటీ అయ్యారు. పవన్ కుమార్ నాయక్ హార్టికల్చర్ కి సంబంధించి పలు విషయాలపైన రీసెర్చ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా రైతుల పండించే వివిధ రకాల వాణిజ్య పంటలకు సంబంధించి పవన్ కుమార్ పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఉపకార వేతనం పథకం కింద పవన్ కుమార్ తన రీసెర్చ్ లో భాగంగా పలు వాణిజ్య పంటలపైన ఎన్నో విషయాలను తెలుసుకుంటూ రైతులకు ఉపయోగపడేలా ప్రయోగం చేసి పీహెచ్డీ పట్టాను పొందారు. ఈ పీహెచ్డీ పట్టాను పూర్తిచేసి ప్రతిభావంతుడిగా పవన్ కుమార్ నాయక్ ఎంపికయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,కేంద్ర గిరిజన వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి జువర్ ఓరంతో పలు అంశాల్లో పీహెచ్డీ పూర్తి చేసిన గిరిజన,సుగాలి,బంజారా,చెంచు,ఇతర ఎస్టీ కులాలకు సంబంధించి విద్యార్థులతో వీరు ముఖాముఖి నిర్వహించి సంతోషంగా గడిపారు. వీరితో కలిసి ఈ విద్యార్థులు విందు భోజనంలో పాల్గొన్నారు. పీహెచ్డీ పూర్తి చేసిన విద్యార్థులను రాష్ట్రపతి,కేంద్ర గిరిజన వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మదనపల్లిలోని నక్కలదిన్నె తాండాకు చెందిన పవన్ కుమార్ నాయక్ తల్లిదండ్రులు చౌలమ్మ,శ్రీనివాసులు నాయక్ తన కుమారుడు భారత రాష్ట్రపతితో భేటీ కావడం సంతోషాన్ని ఇచ్చిందని కొనియాడారు. ఇతను విద్యార్థి దశ నుండే వ్యవసాయంపైన మక్కువ చూపేవారు. రైతులు పండించే వివిధ రకాల హార్టికల్చర్ కు సంబంధించిన పంటలపైన ఆసక్తి కనబరిచేవారు. ముఖ్యంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో పండే బొప్పాయి,అరటి,నిమ్మ,దానిమ్మ,పనస,అల్ల నేరేడు,జామ పంటలపై చేసిన పరిశోధనలకుగాను హార్టికల్చర్ లో డాక్టరేట్ కి పవన్ కుమార్ నాయక్ ఎంపికయ్యారన్నారు. కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,స్నేహితులు శ్రేయోభిలాషులు శభాష్ అంటూ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని డాక్టరేట్లు అందుకోవాలని ఆకాంక్షించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఆరోగ్యం

## ఈ సింపుల్ టిప్స్‌తో ఎలాంటి తలనొప్పినైనా క్షణాల్లోనే తగ్గించుకోవచ్చు



తలనొప్పి అనేది చాలా మందికి ఎదురయ్యే సాధారణ సమస్య. కానీ అది వచ్చినపుడు ఆ బాధను చాలా ఇబ్బంది కలిగిస్తుంది. తలనొప్పి అనేక కారణాలతో వస్తుంది. అయితే, ఆకస్మికంగా వచ్చే తలనొప్పిని కొంత వరకు ఇంటి చికిత్సలతో తగ్గించుకోవచ్చు. కొన్ని సార్లు, మందుల అవసరం లేకుండా కొన్ని సహజమైన పద్ధతిలో ఈ తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే ఈ స్టోరీలో ఎలాంటి చిట్కాలతో తలనొప్పిని ఇంట్లోనే తగ్గించుకోవచ్చు. ఏ విధంగా ఈ చిట్కాలు పాటించాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

అల్లం అకస్మాత్తుగా తలనొప్పి వస్తే, అల్లం సహాయపడుతుంది. అల్లం రక్త నాళాలలో వాపును తగ్గించి నొప్పిని నిర్వారిస్తుంది. అల్లం రసం మరియు నిమ్మరసం సమానంగా తీసుకొని కలిపి తాగడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం ఎసెన్స్ ఉన్న మిఠాయిలను తినడం లేదా అల్లం నీటిలో మరిగించి తాగడం కూడా మంచి ఫలితాలు వస్తాయి. అలాగే దాల్చిన చెక్క కూడా తలనొప్పి తగ్గించడంలో సహాయపడుతుంది. దాల్చిన 30 నిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

లవంగాలు: లవంగాలు కూడా తలనొప్పి నుంచి ఉపశమనం ఇచ్చే మంచి పరిష్కారం అని చెప్పొచ్చు. కొన్ని లవంగాలను శుభ్రమైన గుడ్డలో కట్టి, వాటిని వాసన చూస్తూ ఉంచడం ద్వారా నొప్పి తగ్గుతుంది. మల్లెపూలు కూడా తలనొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. జాస్మిన్ పువ్వుల టీ తాగడం తలనొప్పిని తగ్గించుకోవడానికి మంచి మార్గం. ఈ టీకి తేనె కలిపి తాగితే, రుచి కూడా బాగా ఉంటుంది, తలనొప్పి తగ్గుతుంది. ఈ సహజ పద్ధతులు ఆకస్మిక తలనొప్పిని తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి.

## మధురై స్పెషల్ పులిహోర..








మనదేశంలోని చాలా టెంపుల్స్ లో ప్రసాదంగా పులిహోర అందిస్తారు. అయితే తమిళనాడు రాష్ట్రంలోని మధురైలోని ఫేమస్ మీనాక్షీసుందరేశ్వర్ ఆలయంలో ప్రసాదంగా ఇచ్చే పులిహోర టేస్ట్ మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. ఇలాంటి పులిహోర ఇదివరకెప్పుడూ తినలేదు అనిపించడం పక్కా. అంత కమ్మగా ఉంటుంది. దీనిని మీ ఇంట్లోనే తయారుచేసుకోవాలంటే ఏమేం పదార్థాలు కావాలి, తయారీ విధానం ఇక్కడ చూడండి.

మధురై స్పెషల్ పులిహోర తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యం-400 గ్రాములు చింతపండు-80 గ్రాములు వేరుశెనగపప్పు- అర కప్పు మెంతులు-1 టీస్పూన్ ధనియాలు- 1 టేబుల్ స్పూన్ నల్ల నువ్వులు- 1 టేబుల్ స్పూన్ మిరియాలు- 1 టేబుల్ స్పూన్ నువ్వుల నూనె ఎండుమిర్చి-7 ఆవాలు-అర టేబుల్ స్పూన్ మినపగుళ్ల - 1 టేబుల్ స్పూన్ పచ్చి శెనగపప్పు-1 టేబుల్ స్పూన్ ఉప్పు-1 టేబుల్ స్పూన్ పసుపు-పావు టీస్పూన్ ఇంగువ-1టీస్పూన్ కరివేపాకు.

మధురై స్పెషల్ పులిహోర తయారీ విధానం -ముందుగా రెండు కప్పుల బియ్యం శుభ్రంగా కడిగి కుక్కర్ లో వేసి ఇందులో నాలుగు కప్పుల నీళ్లు పోసి 1 గంటసేపు నానబెట్టండి. -తర్వాత అందులో స్పూన్ ఆయిల్ వేసి మూతపెట్టి మీడియం మంట మీద మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించుకోండి. -తర్వాత చింతపండుని ఓ బౌల్ లో వేసి అందులో వేడినీళ్లు పోసి అరగంట సేపు నానబెట్టండి. -అరగంట తర్వాత చేతిలో గుజ్జు అంతా పిండుకొని ఓ జాలిపెట్టి వడకట్టుకోవాలి. చింతపండు గుజ్జు మరీ పలుచగా ఉండకూడదు,మరీ చిక్కగా ఉండకూడదు. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో నూనె లేకుండానే పల్లీలు వేయించి పక్కనపెట్టుకోండి. పూర్తిగా చల్లారిన తర్వాత పొట్టు తీసేసి ఉంచండి.

-ఇప్పుడు అదేపాన్ లో 1 టీస్పూన్ మెంతులు వేసి సగం వరకు వేగిన తర్వాత ఇందులోనే మిరియాలు, ధనియాలు, నల్ల నువ్వులు వేసి వేయించి ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 6 టేబుల్ స్పూన్ల నువ్వుల నూనె వేడిచేసి అందులో ఎండుమిర్చి వేయించి పక్కనపెట్టుకోండి. ఇప్పుడు అదే నూనెలో మినపగుళ్లు, ఆవాలు, పచ్చిశెనగపప్పు వేసి వేయించి అందులో రెండు ఎండుమిర్చిలను తుంపి ముక్కలు, రెండు రెబ్బల కరివేపాకు వేసి స్టవ్ ఆఫ్ చేసేయండి. ఈ మొత్తాన్ని ఆయిల్ తో సహా తీసి ఓ బౌల్ లో వేసి పెట్టుకోండి. -ఇప్పుడు అదే పాన్ లో పక్కన ఉంచుకున్న చింతపండు గుజ్జు మొత్తం పోసేయండి. ఇందులో ఉప్పు,పసుపు, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి మధ్య మధ్యలో కలుపుకుంటూ అది కొంచెం చిక్కబడేంత వరకు మీడియం మంట మీద ఉడికించుకోవాలి. -ఇప్పుడు మిక్సీ గిన్నెలో వేయించిన ఎండుమిర్చి వేసి కొంచెం బరకగా గ్రైండ్ చేసి ఈ పొడిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కన ఉంచుకోండి. -తర్వాత మిక్సీగిన్నెలో వేయించిన ధనియాలు, మెంతులు, నువ్వులు, మిరియాలను వేసి వాటిని మెత్తగా గ్రైండ్ చేసి గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. -తర్వాత ఉడికించిన అన్నాన్ని పులిహోర కలిపే పల్లెంలో వేసి అందులోనే రెండు రెమ్మల కరివేపాకు, వేయించి పొట్టు తీసిన పల్లీలు వేసి బాగా కలిసేలా కలుపి కొంచెం చల్లారనివ్వాలి. -తర్వాత చింతపండు గుజ్జు ఉడికిన తర్వాత అందులో గ్రైండ్ చేసి గిన్నెల్లో ఉంచిన పొడులు, ఇంగువ కూడా వేసి కలపాలి. తర్వాత ఇందులో ముందుగా గిన్నెలో రెడీ చేసి ఉంచి పోపును కూడా చింతపండు గుజ్జులో వేసి కలిపి ఆయిల్ సపరేట్ అయ్యి పైకి తేలేంతవరకు ఉడికించుకోవాలి. -తర్వాత దీన్ని అన్నంలో వేసి కలపడమే. అంతే మధురై స్పెషల్ పులిహోర రెడీ.

## ఇలాంటి పచ్చడి మీరు జీవితంలో తిని ఉండరు



నువ్వులు ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే. ఈ నువ్వులతో చేసే నూనె దేవుడికి నైవేద్యానికి కూడా సమర్పిస్తారు. నువ్వులను వివిధ రకాల స్వీట్స్ చేసుకోవడంతో పాటు పలు వంటల్లో కూడా వినియోగిస్తారు. అయితే ఈ నువ్వులతో చేసుకునే పచ్చడి మాత్రం వేరే లెవెల్‌లో ఉంటుంది. ఆరోగ్య ప్రయోజనాలతో పాటు అద్భుతమైన రుచి ఉంటుంది. దీనిని ఎలా చేసుకోవాలి? కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

నువ్వుల పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు నువ్వులు - 1 కప్పు ఎండు మిర్చి - 5-6 (మీ రుచికి తగినట్లు) చింతపండు - చిన్న ముద్ద వెల్లుల్లి రెబ్బలు - 4-5 జీలకర్ర - 1/2 టీస్పూన్ ఆవాలు - 1/2 టీస్పూన్ నూనె - 2 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి తగినంత.

నువ్వుల పచ్చడి తయారీ విధానం: ముందుగా, నువ్వులను ఒక పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చిటపటలాడే వరకు వేయించాలి, కానీ మాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. అలా వేయించిన నువ్వులను ఒక ప్లేట్‌లో తీసుకొని చల్లారనివ్వాలి. ఇప్పుడు ఎండు మిర్చిని కూడా అదే పాన్‌లో కొద్దిగా నూనె వేసి వేయించుకోవాలి. అలాగే చింతపండును కొద్దిగా నీటిలో నానబెట్టాలి. ఆ తరువాత వేయించిన నువ్వులు, ఎండు మిర్చి, చింతపండు, వెల్లుల్లి రెబ్బలు, జీలకర్ర, ఉప్పు వేసి మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు కూడా కలుపుకోవచ్చు. ఇప్పుడు ఒక చిన్న పాన్‌లో నూనె వేసి ఆవాలు వేయాలి. ఆవాలు చిటపటలాడిన తర్వాత ఈ తాలింపును పచ్చడిలో కలపాలి. అంతే ఎంతో రుచికరమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే నువ్వుల పచ్చడి సిద్ధమైనట్లే.

## సమ్మర్ స్పెషల్.. ఇంట్లోనే రోజ్ మిల్క్



ప్రస్తుతం ఉదయం నుంచే భానుడి భగభగలు మొదలవుతున్నాయి. సమ్మర్ లో చాలామంది ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు చల్లగా ఏదైనా కూల్ డ్రింక్ ని తాగుతుంటారు. అయితే రోజ్ మిల్క్..సమ్మర్ లో తాగడానికి బెస్ట్ డ్రింక్. మిట్టమధ్యాహ్నం ఓ పక్క ఎర్రటి ఎండ..మరోపక్క చల్లటి రోజ్ మిల్క్ తాగుతుంటే ఈ జీవితానికి ఇంతకుమించి ఏం కావాలి అనిపిస్తుంది. చాలామంది సమ్మర్ లో షాపుల దగ్గరకు వెళ్లి రోజ్ మిల్క్ కొనుక్కోని తాగుతుంటారు. అయితే దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా 5 నిమిషాల్లోనే తయారు చేసుకోవచ్చు. రోజ్ మిల్క్ తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రోజ్ మిల్క్ తయారీకి కావాల్సిన పదార్థాలు -పాలు -సబ్జా గింజలు -రోజ్ వాటర్ -రోజ్ సిరప్ -ఐస్ క్యూబ్స్ -గులాబీ రేకులు -చక్కెర

రోజ్ మిల్క్ తయారీ విధానం -ముందుగా అరలీటరు చిక్కటి పాలను కాచి చల్లార్చి ఫ్రిడ్జ్ లో పెట్టండి. -తర్వాత రెండు టేబుల్ స్పూన్ల సబ్జా గింజలు నానబెట్టండి. -కొద్దిసేపటి తర్వాత ఓ పెద్ద గ్లాస్ లేదా బెంబులో ఫ్రిడ్జ్ లో పెట్టిన పాలను పోసి ఇందులో 1 టీస్పూన్ రోజ్ వాటర్, 2 టేబుల్ స్పూన్ల చక్కెర, పావు కప్పు రోజ్ సిరప్, నాలుగైదు ఐస్ క్యూబ్ లు,నాలుగైదు గులాబీ రేకులు, నానబెట్టిన సబ్జా గింజలు వేసి మూతపెట్టి 3 నిమిషాలు బాగా షేక్ చేయండి. -తర్వాత మూత తీస్తే క్రీమీగా రోజ్ మిల్క్ రెడీ. దీన్ని తాగితే అబ్బా ఏముంది అని తీరాల్సిందే.

## కొల్హాపురి ఎగ్ కర్రీ



గుడ్డుతో మన దేశంలో ఎన్నో రకాల వంటకాలు చేస్తుంటారు. ఆమ్లెట్, గుడ్డు పులుసు, ఎగ్ బుర్జీ ఇలా ఎన్నో రకాల వంటలు ఉంటాయి. వాటిలో అత్యంత రుచికరమైనది, అలాగే అత్యంత ప్రజాదరణ పొందిన వాటిలో కొల్హాపురి ఎగ్ కర్రీ కూడా ఒకటి. మహారాష్ట్రలోని కొల్హాపూర్ ప్రాంతంలో దీనిని తయారు చేస్తారు. సుగంధ ద్రవ్యాలతో తయారు చేయబడే ఒక రుచికరమైన కూరను చపాతీతో లేదా అన్నంతో కలిపి తింటే రుచి మాత్రం వేరే లెవెల్‌లో ఉంటుంది. కానీ దీనిని ఎలా చేసుకోవాలో మీకు అర్థం కావడం లేదు కదా? అందుకే ఈ స్టోరీని పూర్తిగా చదివి ఈ కొల్హాపురి స్టైల్ ఎగ్ కర్రీ ఎలా చేసుకోవాలో తెలుసుకోండి.

**కొల్హాపురి ఎగ్ కర్రీ చేయడానికి కావలసిన పదార్థాలు:** 6 గుడ్లు 2 ఉల్లిపాయలు 1 టమోటా 1 అల్లం వెల్లుల్లి పేస్ట్ 1 టీస్పూన్ గరం మసాలా 1 టీస్పూన్ ధనియాల పొడి 1/2 టీస్పూన్ పసుపు 1/2 టీస్పూన్ కారం పొడి 1/4 టీస్పూన్ జీలకర్ర పొడి 1/4 టీస్పూన్ ఆవాలు 1/4 టీస్పూన్ మెంతులు 2 టేబుల్ స్పూన్లు నూనె రుచికి తగినంత ఉప్పు కొత్తిమీర తరుగు (గార్నిష్ కోసం) కొల్హాపురి ఎగ్ కర్రీ తయారీ విధానం: ముందుగా గుడ్లను ఉడకబెట్టి, వాటిని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఉల్లిపాయలు, టమోటాలను చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ తరువాత ఒక పాన్ తీసుకోవాలి. అందులో నూనె పోసుకొని వేడి చేసుకోవాలి. అందులో ఆవాలు, జీలకర్ర మరియు మెంతులు వేసి వేయించాలి. . తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. దాని తదనంతరం అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. అలాగే టమోటా ముక్కలు వేసుకొని అవి మెత్తగా అయ్యేవరకు వేయించాలి.

తరువాత అందులోనే గరం మసాలా, ధనియాల పొడి, పసుపు, కారం పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. కొద్దిగా నీరు పోసి మసాలాను కొన్ని నిమిషాల పాటు ఉడకనివ్వాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో ఉడికించిన గుడ్లను సగానికి కట్ చేసి కూరలో వేయాలి. ఓసారి రుచి చూసుకొని, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని కూరను మరో రెండు నిమిషాల పాటు ఉడకనివ్వాలి.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక




# సినిమా న్యూస్



## పెద్ది బాక్సాఫీస్ ర్యాంపేజ్.. నైజాం కూడా తోడైతే..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లీడ్ రోల్ లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ చేసినట్లు ఇప్పటికే వార్తలు రాగా.. ఇప్పుడు అడ్వాన్స్ బుకింగ్స్ కూడా అదే స్థాయిలో దూసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆ విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో బుకింగ్స్ ఓపెన్ కావడంతో అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. తెలంగాణలోని నైజాం ఏరియాలో బుకింగ్స్ ఇంకా ప్రారంభం కాకపోయినా, మిగతా ప్రాంతాల్లో జరుగుతున్న బుకింగ్స్ ట్రెండ్ సినిమాపై ఉన్న అంచనాలను క్లియర్ గా చూపిస్తోంది. నేషనల్ వైడ్ గా ప్రీమియర్స్, తొలి రోజు షోల కోసం జరుగుతున్న అడ్వాన్స్ బుకింగ్స్ కలిపి రూ.12 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఓవర్సీస్ లో కూడా పెద్ది జోరు కొనసాగుతోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా సహా పలు దేశాల మార్కెట్లలో ప్రీసేల్స్ స్ట్రాంగ్ గా జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా దాదాపు రూ.12 కోట్లకు పైగా గ్రాస్ వచ్చినట్లు సమాచారం. దీంతో ఇండియా, ఓవర్సీస్ బుకింగ్స్ కలిపి ప్రపంచవ్యాప్తంగా సినిమా అడ్వాన్స్ సేల్స్ రూ.24 కోట్లకు చేరువలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక నైజాం బుకింగ్స్ ఇంకా ఓపెన్ కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. థియేటర్ రెంటల్స్, రెవెన్యూ షేరింగ్ అంశాలకు సంబంధించిన చర్చలు, అలాగే ప్రత్యేక షోలు, టికెట్ ధరల అనుమతుల విషయంలో ఆలస్యం కారణంగా బుకింగ్స్ ఆలస్యమైనట్లు తెలుస్తోంది. అయితే నైజాం బుకింగ్స్ కూడా ప్రారంభమై ఉంటే అడ్వాన్స్ బుకింగ్స్ గ్రాస్ ఇప్పటికే రూ.30 కోట్ల మార్క్ కు చేరుకునే అవకాశం ఉండేదని అంతా భావిస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద సినిమాల సందడి తక్కువగా ఉన్న సమయంలో పెద్దిపై అందరి ఫోకస్ పడింది. సినిమా విడుదల తర్వాత పాజిటివ్ టాక్ వస్తే బాక్సాఫీస్ వద్ద వసూళ్లు మరింత భారీగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే పెద్ది చిత్రం రికార్డ్ స్థాయిలో ఓపెనింగ్స్ కు సిద్ధమవుతున్నట్లు



అంచనాలు వినిపిస్తున్నాయి. ఇక విలేజ్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామాగా బుచ్చిబాబు సనా దర్శకత్వం వహించిన పెద్ది సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సీనియర్ యాక్టర్ జగపతిబాబు, బాలీవుడ్ స్టార్ దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషించారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ నిర్మించిన ఆ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పించిన ఆ సినిమాకు రత్నవేలు సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. ఎడిటర్ గా నవీన్ నూలి వర్క్ చేశారు. రూ.300 కోట్లకుపైగా బడ్జెట్ తో సినిమాను నిర్మించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా విడుదలకు ముందే బుకింగ్స్ పరంగా దూసుకెళ్తున్న పెద్ది మూవీ ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో అంతా వేచి చూడాలి.

## చేతులారా అవకాశాలను వదులుకున్నా.. జై షాకింగ్ కామెంట్స్!



సినీ ఇండస్ట్రీలో టాలెంట్ ఎంత ముఖ్యమో, సరైన టైమ్ లో ఆడియన్స్ ముందుకు రావడం కూడా అంతే కీలకం. ఈ విషయాన్ని మరోసారి గుర్తు చేస్తూ తమిళ నటుడు జై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. తన కెరీర్‌ను వెనక్కి తిరిగి చూసుకుంటే, సక్సెస్ తర్వాత తాను తీసుకున్న లాంగ్ గ్యాపే అతిపెద్ద తప్పుగా భావిస్తున్నానని జై నిజాయితీగా అంగీకరించారు. సాధారణంగా సినీ తారలు తమ వైఫల్యాల గురించి బహిరంగంగా మాట్లాడేందుకు ఇష్టపడరు. అయితే జై మాత్రం ఎలాంటి మొహమాటం లేకుండా తన నిర్ణయాల వల్లే కొన్ని అవకాశాలు చేజారిపోయాయని చెప్పడం విశేషం. తాజాగా ఇంటర్వ్యూలో మాట్లాడిన జై, ఒక హిట్ సినిమా తర్వాత కొంతకాలం గ్యాప్ తీసుకున్నానని, అదే టైమ్ లో కొత్త తరం నటులు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని చెప్పారు. ముఖ్యంగా శివకార్తికేయన్, విజయ్ సేతుపతి వంటి నటులు ఆ కాలంలో రంగప్రవేశం చేసి స్టార్‌డమ్‌ను అందుకున్నారని గుర్తుచేశారు. తాను మాత్రం పర్ఫెక్ట్ స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తూ ఎన్నో అవకాశాలను చేతులారా జారవిడిచినట్టు వెల్లడించారు. తనకు వచ్చిన కొన్ని కథలు తర్వాత ఇతర నటుల వద్దకు వెళ్లి సక్సెస్ లను అందుకున్నాయని కూడా చెప్పారు. దీంతో ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఎక్కువ కాలం ఎదురు చూడటం ఎంత ప్రమాదకరమో జై అనుభవం మరోసారి రుజువు చేస్తోంది. మీరు బ్రేక్ తీసుకుంటే కొత్త నటులు వచ్చి ఆ ప్లేస్ ను ఆక్రమిస్తారని, అలాగని వరుసగా సినిమాలు చేస్తే అవన్నీ ఆశించిన విజయాన్ని అందించకపోవచ్చని.. ఈ రెండింటి మధ్య సరైన ఫార్ములాని తాను ఇప్పటికీ కనుక్కోలేకపోయానని జై చేసిన కామెంట్స్ సినీ పరిశ్రమలోని అసలు వాస్తవాన్ని బయటపెట్టాయి. ఒక నటుడు మంచి కథల కోసం ఎదురు చూడాలా? లేక రెగ్యులర్ గా ఆడియన్స్ ముందుంటూ తన ఉనికిని చాటుకోవాలా? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇప్పటికీ దొరకలేదని ఆయన మాటల్లో అర్థమవుతోంది. అందుకే జై కామెంట్స్ కేవలం ఆయన పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్ లాగానే కాకుండా, మొత్తం ఇండస్ట్రీకి వర్తించే పాఠంగా మారాయి. వాస్తవానికి జై చెప్పిన ఈ అంశాలను ఇప్పటికే చాలామంది నటులు, నటీమణులు తమ కెరీర్‌లో అనుభవించి ఉండొచ్చు. కానీ వాటిని బహిరంగంగా ఒప్పుకోవడానికి చాలా తక్కువ మంది మాత్రమే ముందుకు వస్తారు. ఈ విషయంలో జై చూపించిన నిజాయితీ పరిశ్రమ వర్గాలను కూడా ఆకట్టుకుంటోంది. తన వైఫల్యాలకు ఇతరులను లేదా పరిస్థితులను కారణంగా చూపకుండా, తన నిర్ణయాలనే కారణంగా పేర్కొనడం ఆయన ఆత్మపరిశీలనకు నిదర్శనం. అదే సమయంలో యువ నటులకు ఇదొక ముఖ్యమైన మెసేజ్‌గా కూడా కనిపిస్తోంది. ఎందుకంటే సినీ ఇండస్ట్రీ ఎవరి కోసం ఆగదు. సరైన టైమ్ లో సరైన డెసిషన్ తీసుకోకపోతే అవకాశాలు మరొకరి తలుపు తడతాయి. జై మాటల్లో దాగి ఉన్న ఈ నిజమే ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీస్తోంది.

## 'పెద్ది' ఈవెంట్లో తెలుగు మాటలు క్యూట్‌గా.. ఫ్రెండ్స్ కోసం షేర్ చేసిన జాన్వీ!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ -పెద్ది- ప్రీ-రిలీజ్ వేడుక విజయ వాడలో కన్నుల పండువగా జరి గింది. ఈ వేడుకలో చిత్ర కథానాయిక జాన్వీ కపూర్ ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచారు. ముఖ్యంగా స్టేజ్ పై ఈ ముంబై బ్యూటీ తెలుగు లో మాట్లాడిన తీరు అక్కడికి వచ్చిన అభిమానులను , నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంది. జాన్వీ కపూర్ తన ముద్దుముద్దు తెలుగు మాటలతో వేదికపైఉన్న వారందరినీఅలరించడమే కాకుండా.. సినిమా పై అంచనాలను ఒక్కసారిగా పెంచేశారు. ఈ ఈవెంట్‌లో జాన్వీ కపూర్ మాట్లాడుతూ---అందరికీ నమస్కారం. మీరు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. -పెద్ది- సినిమా చూసిన తర్వాత కూడా ఇదే ప్రేమతో థియేటర్ల నుంచి బయటకు వస్తారని ఆశిస్తున్నాను-- అంటూ ఎంతో క్యూట్‌గా ప్రసంగాన్ని ప్రారంభించారు. మీ ప్రేమ, అభిమానమే మమ్మల్ని మరింత కష్టపడి పనిచేసేలా చేస్తుందని... ఈ సినిమా తన జీవితంలో ఎంతో స్పెషల్ అని జాన్వీ చెప్పుకొచ్చారు. మన జీవితానికి అర్థం ఏమిటి? మన గుర్తింపు అంటే ఏమిటి? అనే ఆసక్తికరమైన అంశాలను -పెద్ది- చిత్రంలో అద్భుతంగా ఆవిష్కరించినట్లు జాన్వీ తెలిపారు. తన ముద్దుముద్దు తెలుగు ప్రసంగానికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్‌ను జాన్వీ కపూర్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. --తెలుగు మాటలు క్యూట్ గా...-- అంటూ తన సోషల్ మీడియా ఫాలోవర్స్ - స్నేహితుల కోసం ఈ ప్రత్యేకమైన పోస్ట్‌ను షేర్ చేసారు. ఈ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే విపరీతంగా వైరల్ అయింది. జాన్వీ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ..తను పలికిన తెలుగు పదాలకు బాలీవుడ్, టాలీవుడ్ స్నేహితులతో పాటు అభిమానులు సైతం లైకులు, కామెంట్లతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఆయన అద్భుతమైన నటుడే కాకుండా గొప్ప వ్యక్తి అని జాన్వీ కొనియాడారు. దర్శకుడు బుచ్చిబాబు అత్యంత ప్యాషనేట్ డైరెక్టర్ అని, రెహమాన్ గారు ఒక లెజెండ్ అని ప్రశంసించారు. -పెద్ది- ఒక గ్రాండ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అని, బిగ్ స్క్రీన్‌పై ఈ సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని చెబుతూ.. ఈసారి తనను వెండితెరపై ఇంకొంచెం ఎక్కువగా చూస్తారని జాన్వీ కపూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్యూట్ వీడియో చూసాక జాన్వీ బాలీవుడ్ ఫ్రెండ్స్ సారా అలీఖాన్, సుహానా ఖాన్, సానయా కపూర్ లాంటి నటవారసురాళ్లు కచ్చితంగా కుళ్లుకుంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. నిజానికి జాన్వీకపూర్ రేంజులో దక్షిణాది ఎంట్రీ ఇవ్వాలని కలలు గంటున్న వీళ్లందరికీ ఆ అదృష్టం దక్కలేదనే చెప్పాలి. అనన్య పాండే కు విజయ్ దేవరకొండ సరసన లైగర్ లో నటించే అవకాశం వచ్చినా కానీ, అదృష్టం కలిసి రాలేదు.



## ధనుష్ రాజకీయ ఎంట్రీపై దర్శకుడు కామెంట్!

సినిమా రంగానికి,రాజకీయ రంగానికి మంచి అవినాభావ సంబంధం ఉంది. సినిమాల ద్వారా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసిన సెలబ్రిటీలు పాలిటిక్స్ లోకి అడుగుపెట్టి ప్రజలకు మంచి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా గత 3,4 సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ , కమల్ హాసన్ లాంటి సినీ సెలబ్రిటీలు ఒకవైపు సినిమాలలో మరొకవైపు రాజకీయాలలో సత్తా చాటుతుంటే.. ఇటీవల కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి కూడా పార్టీ పెట్టిన కొన్ని నెలల్లోనే ఏకంగా తమిళనాడుకి ముఖ్యమంత్రిగా అవతరించి అందరి దృష్టిని ఆకర్షించారు. అంతేకాదు ఈ విజయం చూసి అప్పట్లో ఎన్టీఆర్ ని గుర్తు చేసిన వాళ్ళు కూడా లేకపోలేదు. అలా సినిమాలతో సత్తా చాటి ఇటు రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతున్నారు. ఇలాంటి కొంతమంది సెలబ్రిటీలను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది సెలబ్రిటీలు రాజకీయ రంగం వైపు అడుగులు వేయడానికి ఆసక్తి కనబరుస్తున్న విషయం తెలిసిందే ఈ క్రమంలోనే కోలీవుడ్ నాట నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా మరింత సక్సెస్ అందుకున్న ధనుష్ కూడా రాజకీయ రంగ ప్రవేశం చేస్తారు అంటూ ఒక వార్త గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వేళ.. ఈ వార్తలకు మరింత ఆజ్యం పోశారు ఆయన తండ్రి ప్రముఖ దర్శకుడు కస్తూరి రాజా. ఇటీవల ఒక ఈవెంట్ లో పాల్గొన్న కస్తూరి రాజా తన కొడుకు, మనవళ్ళు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. తాజాగా ఒక ఈవెంట్ లో పాల్గొన్న ఆయనకు ధనుష్ పొలిటికల్ ఎంట్రీ పై ఒక ప్రశ్న ఎదురయింది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma